నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# భద్రాద్రి కొత్తగూడెం

శుక్రవారం 1 డిసెంబర్ 2023
FRIDAY, DECEMBER 1, 2023 | BHADRADRI KOTHAGUDEM | పేజీలు PAGES : 8

## ఊరూరా ఓట్ల పండుగ

-మధ్య పేజీలో..





ఓటు వేసిన బీఆర్ఎస్ అభ్యర్థి రేగా



ఓటు వేసిన బీఆర్ఎస్ అభ్యర్థి వనమా



ఓటు వేసిన బీఆర్ఎస్ అభ్యర్థి మెచ్చా

# ఓటెత్తిన జనం

- ఉమ్మడి జిల్లాలో రాత్రి వరకు కొనసాగిన పోలింగ్
- రెండు జిల్లాల్లో ప్రశాంతంగా ముగిసిన ప్రక్రియ
- పలుచోట్ల రాత్రి 9.30 వరకు కొనసాగిన ఓటింగ్
- ఓటు హక్కు వినియోగించుకున్న బీఆర్ఎస్ అభ్యర్థులు

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో శాసనసభ ఎన్నికల ప్రక్రియ గురువారం ప్రశాంత వాతావరణంలో ముగిసింది. పోలింగ్ ఉదయం 7 గంటల నుంచే ప్రారంభం కావడంతో ఓటు హక్కును వినియోగించుకునేందుకు ప్రజలు పోలింగ్ కేంద్రాలకు తరలివెళ్లారు. పోలింగ్ తీరు, ఓటర్ల నుంచి వచ్చిన స్పందనను బట్టి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల విజయానికి మొగ్గు చూపినట్లు తెలుస్తోంది. కొన్నిచోట్ల ఈవీఎంలు మొరాయించగా.. మరికొన్నిచోట్ల పోలింగ్ సమయానికంటే ముందే ముగిసింది. ఖమ్మం జిల్లాలో 83.28 శాతం, భద్రాద్రి జిల్లాలో 78.66 శాతం వరకు పోలింగ్ నమోదైంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మావోయిస్టు ప్రభావిత ప్రాంతం కావడంతో సాయంత్రం 4 గంటల వరకే పోలింగ్‌ను ముగించారు. ఖమ్మం జిల్లాలోని ఐదు నియోజకవర్గాల్లో ఓటింగ్ పూర్తయ్యాక భారీ బందోబస్తు మధ్య ఈవీఎంలను ఖమ్మం రూరల్ మండలం శ్రీచైతన్య కళాశాలకు తరలించి స్ట్రాంగ్ రూములలో భద్రపరిచారు. భద్రాద్రి జిల్లాలోని ఐదు నియోజకవర్గాల్లో పోలింగ్ పూర్తయిన తర్వాత పోలీసు బందోబస్తు నడుమ ఈవీఎంలను పాల్వంచలోని అనుబోస్ ఇంజినీరింగ్ కళాశాలకు తరలించి స్ట్రాంగ్ రూములలో భద్రపరిచారు.

*- ఖమ్మం, నవంబర్ 30 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)*

లోపలి పేజీల్లో..



ఓటేసిన సంబురంలో మహిళలు



ఓటు వేసిన బీఆర్ఎస్ అభ్యర్థి హరిప్రియ



ఓటు వేసిన బీఆర్ఎస్ అభ్యర్థి తెల్లం



ఓటు వేసేందుకు క్యూలో నిల్చున్న జనం